## మహిళా జర్నలిస్టులపై దాడిని ఖండిస్తున్నాం

- అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు



➤ వివరాలు 2



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 23, ఆగస్ట్ 2024 | పేజీలు: 04




## గ్రామాల్లో విద్యుత్ ఉప కేంద్రాలు

- తీరనున్న లోవోల్టేజ్ సమస్య
- డిప్యూటీ సీఎం భట్టికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు ద్వారా లో వోల్టేజ్ సమస్య తీరనుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు. గత 20 రోజుల క్రితం నియోజకవర్గంలో నెల కొన్న విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి నియోజకవర్గానికి కావలసిన విద్యుత్ అవసరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ వనపర్తి మండలం మెంటేపల్లి, కాశీం నగర్, నాగవరం, రాజనగరం, గోపాల్పేట మండలం లోని తాడిపర్తి పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి శ్రీరంగాపూర్ మండలంలోని నాగరాలలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలను చేపట్టేందుకు కావలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుతో గ్రామాలలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్య తీరని ఉందని ఉపముఖ్యమంత్రి భట్టికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# రుణమాఫీ పేరుతో రేవంత్ సర్కార్ మోసం..

## 100శాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధి నిలబెట్టుకోవాలి

- రాష్ట్రంలో కేవలం 40శాతం మంది రైతన్నలకు కూడా పూర్తి స్థాయిలో అందని రుణమాఫీ
- ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి
- వెంటనే అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి
- అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు



మిర్యాలగూడ, ఆగష్టు 22-(నేటి ఫోకస్ న్యూస్)

మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ దర్నాకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం గురించి అసభ్యకరంగా మాట్లాడిన తీరును ఎండగడుతూ తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలభిషేకం చేసి అనంతరం దర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతు రుణమాఫీ పై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్‌కి కొత్తేమి కాదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మిర్యాలగూడ మిగతా 2లో..

## కొందరికి కాదు.. అందరికీ రుణమాఫీ చేయాల్సిందే!

2వ పేజీలో..





## రైతుల పాలిట రాక్షసుడు సీఎం రేవంత్‌రెడ్డి

2వ పేజీలో..





# రుణమాఫీ పేరుతో సర్కార్ మోసం..

(మొదటిపేజీ తరువాయి..)

పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్ దగ్గర నియోజకవర్గానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేశారని, వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒక వైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49 వేల 500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ. 31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ. 26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల 933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ. 7వేల 500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ. 7వేల 500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం ఇక మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళన చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ, రైతు బంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్, పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ, కొర్రీలు కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్యా%శీ%కుల చుట్టూ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారని చెప్పారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. నియోజకవర్గములో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తెచ్చిన నిధులు తప్ప ఒక లక్ష రూపాయలు అయిన తెచ్చి ఉంటే నేను దేనికైనా సిద్ధం అని తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయములో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిసిఏంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మాజీ ఏఎంసి ఛైర్మన్ వైస్ ఛైర్మన్‌లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, కుందూరు వీరకోటి రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మరియు రైతులు, కౌన్సిలర్లు, బిఆర్యస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రైతు విభాగం నాయకులు, మాజీ ఎంపిపి లు, మాజీ జెడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## రైతుల పాలిట రాక్షసుడు
# సీఎం రేవంత్‌రెడ్డి

- యాదాద్రి స్వామి మీద ఒట్టేసి దగా చేసిన సీఎం
- తెలంగాణ రైతుల ఉసురు నీకు తాకుతుంది
- తెలంగాణలో ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి
- రేవంత్ రెడ్డి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపంగా మారకుండా పూజలు చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

నేటి ఫోకస్ న్యూస్, యాదాద్రి:





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపంగా మారకుండా తెలంగాణ ప్రజలను రక్షించాలని యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు తన సహచర ఎమ్మెల్యేల తో కలిసి మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రైతులందరికీ రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగం పాలిట రాక్షసుడు అయ్యాడని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టేసి రైతులను దగా చేశారని... తెలంగాణ ప్రజలకు ఎలాంటి కీడు జరుగొద్దని కోరుతూ.. యాదాద్రి లోని తూర్పు రాజగోపురం వద్ద పాప పరిహార పూజలు నిర్వహించిన హరీష్ రావు. ముఖ్యమంత్రి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం కాకుండా రక్షించాలని లక్ష్మీ నరసింహ స్వామికి పాప పరిహార పూజలు చేశారు. తెలంగాణలో ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అంబర్ పేట ఎమ్మెల్యే, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యేలు, వివేకానంద్, ముఠా గోపాల్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్, రాగిడి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్టులపై దాడిని
# ఖండిస్తున్నాం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలంలోని కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డిల పై జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ తీవ్రంగా ఖండించారు. టియుడబ్ల్యూజే యూనియన్ వనపర్తి జిల్లా వాట్సాప్ గ్రూప్‌లో ఆయనతోపాటు సంఘం నేతలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి యోగానంద్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ లు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీపై రైతుల అభిప్రాయం తెలుసుకునే ప్రయత్నం చేస్తుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్లరిమూకలు వారి దగ్గర ఉన్న మైక్‌లు, చిప్‌లు, వంటి సాంకేతిక పరికరాలు లాగేసుకుని వారిపై దాడి చేయడం సరికాదన్నారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కొందరికి కాదు.. అందరికీ రుణమాఫీ చేయాల్సిందే..!

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ కొందరికే కాదు.. అందరికీ సంపూర్ణంగా చేసేవరకు ప్రభుత్వం మెడపై కత్తి వేలాడదీస్తామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు ముందు రుణమాఫీ కానీ రైతులతో కలిసి భారీ ధర్నా నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అంతకుముందు నిరంజన్ రెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు, రుణమాఫీ కాని రైతులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి ధర్నాలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 40 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ జరిగిందని స్పష్టం చేశారు. ఓ పక్క ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తూ అనేక ఆంక్షలు పెట్టి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ కోసం 40 వేల కోట్లు అవసరమని ముఖ్యమంత్రి స్పష్టం చేసి కేబినెట్ మాత్రం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతి ఇచ్చిందని ఇక బడ్జెట్లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేసిందని చెప్పారు. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ 9 లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పి అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరి రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తోందని అన్నారు. రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని లేదంటే రుణమాఫీ జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

### మహిళా జర్నలిస్టులపై దాడిని ఖండిస్తున్నాం..

ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ అంశంపై రైతులతో తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా గురువారం ఇద్దరు మహిళా జర్నలిస్టులు అభిప్రాయ సేకరణ చేస్తుండగా కాంగ్రెస్ రౌడీలు వారిని అడ్డుకొని దాడి చేసేంత పని చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్రంగా ఖండిస్తున్నానని, అలాగే జర్నలిస్టు సంఘాల నాయకులు స్పందించాలన్నారు.

# అసమాన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ ఆశయ సాధనకు కృషి

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య**

**టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో షోయబ్ ఉల్లాఖాన్ 76వ వర్ధంతి సభ**



తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 22

స్వతంత్ర భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ కోసం ప్రాణాలు వదిలిన అసమాన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ అని.. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క జర్నలిస్ట్ కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం నందు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర సమరం చేసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ 76వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కొరకు అణగారిన వర్గాల ప్రజల కోసం మంచి చేయాలన్న తపనతో మరియు జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని సమసమాజ స్థాపన కోసం అక్షరాన్నే ఆయుధంగా చేసుకొని పోరాడిన అసమాన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ అని కొనియాడారు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరి, నిరంకుశ నిజాం ప్రభుత్వానికి తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలుగా చేసుకున్న కలం కార్మికుడని అన్నారు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేస్తున్న క్రమంలో నిజాం ప్రభుత్వం కక్షగట్టి 'తేజ్' పత్రికను నిషేధించడంతో ఆ తర్వాత 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరి.. పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడని అన్నారు. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా నిషేధించగా.. అతని సతీమణి, తల్లి ఆభరణాలు అమ్మి సొంతంగా 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించి.. నిజాం సంస్థానాన్ని సమైక్య భారతంలో విలీనం చేయాల్సిందేనని నిక్కచ్చిగా చెబుతూ సంపాదకీయాలు రాసిన దీశాలి అని పునరుద్ఘాటించారు. నిండా 30ఏళ్లు కూడా నిండని యువ జర్నలిస్టు నిజాం నిరంకుష పాలనకు ఎదురు నిలబడి కథనాలు రాసినందుకు ఆ కథనాలు రాసిన తన కుడిచేయిని రజాకార్లు ఆగస్టు 21న నరికి వేయగా.. 1948 ఆగస్టు 22న తెల్లవారుజామున షోయబ్ తుది శ్వాస విడిచాడని.. నిజాం సర్కార్ షోయబ్ ఉల్లాఖాన్ అంతిమయాత్రను నిషేధించిందని.. అంతిమ యాత్ర కూడా పోలీసు బందూకుల మధ్య జరిగిందని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం అక్షరాన్ని ఆయుధంగా చేసి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కథనాలు రాయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పొడగంటి శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి వేర్పుల మహేందర్, జర్నలిస్ట్ సంఘ%శీ% నాయకులు పున్న%శీ% సారయ్య, కటకం రమేష్,సర్వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన దోషులను శిక్షించాలి

**-టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇద్దరు మహిళ జర్నలిస్టులపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు దుండగులు దాడికి పాల్పడటంపై వనపర్తి జిల్లా టీయూడబ్ల్యూజే జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం రాత్రి వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో జర్నలిస్టులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టీయూడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావ్ మాట్లాడుతూ సీఎం సొంత గ్రామంలో మహిళా జర్నలిస్టులపై దాడి చేయటం జర్నలిస్ట్ లోకాన్నిఆవేదనలో ముంచిందన్నారు. పోలీసులు దుండగులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శ్రీధర్ రావ్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు ఏ విధంగా జరుగుతున్నాయే అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఈ అంశంపై పూర్తి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియూడబ్ల్యూజే 143 యూనియన్ నాయకులు దిండి నగేష్, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి.మోడల చంద్రశేఖర్, జి.శ్రీనివాస యాదవ్, జానయ్య (జానీ) , సుంకరి రమేష్,గోర్ల రాజు, ఈశ్వర్, రాము అశోక్ కుమార్ రెడ్డి, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, మేడ్చల్:



ఆటో డ్రైవర్ వెంకటేష్ కి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60 వేల చెక్కును మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. చిలుక నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ వెంకటేష్ కూతురు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, వెంటనే స్పందించి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ వెంకటేష్ కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ వెంకటేష్ తనకు సహకరించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి, అదేవిధంగా బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ప్రధాన రహదారులపై ధర్నా

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాలలో పలు ప్రాంతాలలో ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ నేతలు.**

**ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

**- బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 22:



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని న్యూ బోయిన్ పల్లి ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, 3వ వార్డు అన్నా నగర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో, రైతులకు రుణమాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనిత ప్రభాకర్ లు మాట్లాడుతూ... అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉండేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కరెంటు కోతలు, నీటి కష్టాలు, రైతులను ఇబ్బందులు పెడుతూ, రేవంత్ రెడ్డి సర్కార్ రౌడీ రాజ్యాన్ని తలపిస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింగ్ రావు, బండిరాజు, మల్లికార్జున్, బోయిన్ పల్లి అంబేద్కర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మీనా భాస్కర్, పద్మ, సౌజన్య, విజయ్, శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సాయికిరణ్, శ్రీను, కనకయ్య, మధు, ప్రకాష్, శేఖర్, సుదర్శన్, రాకేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

**- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారగొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 22:



కాంగ్రెస్ పార్టీ రైతుల రుణమాఫీ విషయంలో మోసం చేయడం పట్ల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం అచ్చంపేట నియోజకవర్గంలో బల్మూర్, లింగాల, అమ్రాబాద్, మన్ననూర్, పదర, ఉప్పునుంతల, వంగూర్, చారకొండ మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరై ధర్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు, యువకులు, రైతన్నలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ప్రముఖ పరిశ్రమికవేత ఆదాని వ్యవహారంపై ధర్నా





### తక్షణమే సెబి చైర్మన్ ను తొలగించాలి.

### గన్ పార్క్ నుండి ఈడి ఆఫీస్ వరకు భారీ ర్యాలీ.

### ర్యాలీలో ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 22:

ప్రముఖ పరిశ్రమికవేత ఆదాని వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టింది. అందులో భాగంగానే కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ల పిలుపు మేరకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుండి, గన్ పార్క్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు. సెబి చైర్మన్ మాదాభి పూరి బచ్ రాజీనామా చేయాలంటూ, గన్ పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు నిరసన తెలిపారు. అనంతరం గన్ పార్క్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంలో వివిధ నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి గోపాల్, శాంసన్ రాజు, బద్రీనాథ్ యాదవ్, దుడ్డు సత్యనారాయణ, దర్గా రవికుమార్, సంద్రపాటి నాగరాజు, నగేష్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, బాబురావు, సురేఖ, ధనశ్రీ, వాసు దేవ్, వినోద్, సాంబశివ, మధు, యాదగిరి, అమ ర్నాథ్, నరేష్, మహేందర్ పాల్గొన్నారు.



# మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలంలోని కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డిలపై జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ తీవ్రంగా ఖండించారు. టియుడబ్ల్యూజే యూనియన్ వనపర్తి జిల్లా వాట్సాప్ గ్రూప్ లో ఆయనతోపాటు సంఘం నేతలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి యోగానంద్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ లు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీపై రైతుల అభిప్రాయం తెలుసుకునే ప్రయత్నం చేస్తుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్లరి మూకలు వారి దగ్గర ఉన్న మైక్ లు, చిప్ లు, వంటి సాంకేతిక పరికరాలు లాగేసుకుని వారిపై దాడి చేయడం సరికాదని అన్నారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# దాతృత్వంతో మానవత్వం పరిమళించిన వేళ

## వివిధ దాతల సహాయంతో వధువుకు ఆర్థిక సహాయం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 22:

కరోనా కష్టకాలంలో తండ్రిని పోగొట్టుకొని ఎన్నో ఒడిదుడుకులతో గురువారం నాడు వివాహానికి సిద్ధమైన శ్రీజ భరత్ కుమార్ ల వివాహ మహోత్సవానికి దాతలుగా పుస్తెమెట్టలు శ్రీ తోట రఘునాథ్ రావు, అలాగే నిత్యవసర సరుకులకు 13 వేల రూపాయలను పుప్పాల కళ్యాణ్, మరియు సొంతంగా 11 వేల రూపాయలను అందించిన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు లు దాతలుగా వ్యవహరించినందుకు, అమ్మాయి కుటుంబం సభ్యులు రుణపడి ఉంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు దామెర జ్ఞానేశ్వర్, కోశాధికారి లింగిశెట్టి హనుమంతరావు, మహాసభ మహిళా ఉపాధ్యక్షురాలు సుంకరి భానుమతి, వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# నాటుదాం ఒక మొక్క.. అమ్మ పేరు మీద

### - పచ్చదనంతో గ్రామాలను తీర్చిదిద్దుకుందాం....

### - ఎంపీఓ వెంకటయ్య....

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 22:



కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదేశించబడిన మహోత్తరమైన కార్యక్రమంలో భాగంగా పదరం మండల పరిధిలోని పలు గ్రామాలలో నాటుదాం ఒక మొక్క.. అమ్మ పేరు మీద అనే కార్యక్రమం ద్వారా గురువారం మొక్కలను నాటడం జరిగిందని ఎంపీ ఓ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పలు గ్రామాలలో మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో పాటు గ్రామస్థాయి అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమ్మ పేరు మీద అనే అంశం దృష్టిలో పెట్టుకొని మొక్కల్ని విరివిరిగా నాటి పెంచాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని గ్రామ పంచాయతీల్లో కొనసాగించడం జరిగిందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటయ్య, ఏపీవో వెంకటయ్య, ఈసీ కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, శారద, గోపి, రాజరత్నం, ఆంజనేయులు, మాత్రు, అశోక్, సురేష్, పద్మాలతో పాటు ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ యువకులు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాముని అక్షింతలు పంపిణీ చేసిన విశ్వహిందూ పరిషత్ వారికి ఘన సన్మానం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 22:



అచ్చంపేట అమ్రాబాద్, పదర మండలాలలో అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి పంచిన కార్యకర్తల ప్రతి ఒక్కరికి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు వేణుగోపాల్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మిరియాలు సుధాకర్, ఉపాధ్యక్షుడు వెంకట రమణ, మండల అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా నాగరాజు, మాలి శంకరయ్య, శెట్టి భాగ్యలక్ష్మి, నిర్మలతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాలరెడ్డి

(పోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ :22



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు గ్రామానికి చెందిన మాజీ తాజా ఉప సర్పంచ్ నాగభూషణం గారికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరగగా వారు ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నా గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారి వెంట మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి సుల్తానాబాద్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు సెట్ సర్పంచ్ నర్సింలు గోసాయిపల్లి సర్పంచ్ సాయ గౌడ్ బొక్కస్ గౌవ్ సర్పంచ్ విజయ్ గోసాయి పల్లి పార్టీ అధ్యక్షులు బలరాం నాయకులు రాజు పాటిల్ తదితరులు ఉన్నారు.